Sakshi D1- 03/02/14

# మెట్రోతో సమస్యలన్నీ తగ్గుముఖం

- పక్కా సాంకేతికతతో పనులు చేపడుతున్నాం..
- ప్రతీ స్టేషన్‌లో భద్రతా ఏర్పాట్లు
- మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడి

అఫ్జల్‌గంజ్,న్యూస్‌లైన్: నగరంలో మూడుమార్గాల్లో ఏర్పాటు చేస్తున్న మెట్రోరైలు నిర్మాణం వల్ల రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్, కాలుష్యం తగ్గుముఖం పడతాయని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి అన్నారు. ఆదివారం అబిడ్స్‌లోని రాజస్థానీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెట్రోరైల్ అవగాహన సదస్సుకు ఆయన విచ్చేసి మాట్లాడారు. వందేళ్ల చరిత్రగల సింగపూర్ మెట్రోరైల్ ప్రాజెక్టుతో అభివృద్ధి పథంలో పయనిస్తుండగా, 400 ఏళ్ల చరిత్ర గల హైదరాబాద్ అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.14వేల కోట్ల వ్యయంతో 66 స్టేషన్లు, 63 లోకేషన్లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నగరంలో చేపట్టిన 72 కిలోమీటర్ల మెట్రోరైలు ప్రాజెక్ట్ నిర్మాణంతో హైదరాబాద్ నగరం అత్యంత సుందర నగరంగా మారనుందన్నారు. దేశంలోనే తొలిసారిగా ట్రెయిన్ కంట్రోల్ సిస్టంను ఈ ప్రాజెక్టు ద్వారా ప్రారంభిస్తున్నామంటూ..ఈప్రాజెక్టుకు కావాల్సిన సామగ్రి అంతా దక్షిణ కొరియా, అమెరికాల నుంచి తెప్పిస్తున్నామని చెప్పారు. మహిళలకు భద్రత కల్పించేందుకు వీలుగా అన్ని స్టేషన్లు, బోగీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ భద్రతా ఏర్పాట్లంతా ఉప్పల్ రైల్‌డిపో కేంద్రంగా ఉంటుందన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న ఎన్వీఎస్‌రెడ్డి తదితరులు

సదస్సు అనంతరం రాజస్థానీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ తరఫున మెట్రోరైల్ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని ఎండీకి అందజేశారు. సదస్సులో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గోవింద్‌రాఠీ, అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ బట్టడ్, కార్యదర్శి సురేష్ చంద్రఖాట్రా, కోశాధికారి సంపత్‌బిహానీ, ప్రతినిధి హరికృష్ణ ఓఝా తదితరులు పాల్గొన్నారు.